**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 10 సెప్టెంబర్, 2020.

**అంతర్వేది రథం దోషుల్ని వెంటనే పట్టుకొని శిక్షించాలి**

అంతర్వేదిలో రథం దగ్ధమైన ఘటన పలువురిని ఆందోళన పరుస్తోంది. సున్నితమైన ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించకూడదు. దీనిపై సిబిఐ విచారణకు ఆదేశించడం మంచిదే. కానీ ఆ పేరుతో ఆలస్యం కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఉన్నత స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను తక్షణం ప్రజల ముందుంచాలి. దీన్ని అవకాశంగా తీసుకొని కొందరు మతాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా వ్యవహరించడం ముఖ్యం. ఈ దుర్ఘటన గురించి అన్ని విషయాలు వెంటనే వెలుగులోకి తేవడం ద్వారా విచ్ఛిన్నకర శక్తుల ఆట కట్టించాలి. ఆలస్యం అవడం మతోన్మాద శక్తులకు అవకాశం ఇచ్చినట్లవుతుంది. మతోన్మాద శక్తుల కుట్రలు, కుతంత్రాల ఎడల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి